జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 12-2-2026 పేజీలు : 06

## బీర్‌పూర్ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి

### లంచం ఇస్తేనే ఫైళ్ల కదలిక



బీర్‌పూర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి): బీర్‌పూర్ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగిందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్య ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరగాల్సి వస్తోందని, కొన్ని చోట్ల లంచం ఇవ్వకపోతే ఫైళ్లు ముందుకు కదలడంలేదని బాధితులు వాపోతున్నారు.

మిగతా 6లో...

# పోలింగ్ ప్రశాంతం

- హుజూరాబాద్‌లో అత్యధికంగా 81.47% పోలింగ్ నమోదు-వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ
-పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్-పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11: రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, జమ్మికుంట, హుజూరాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలలో బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందని అధికారులు తెలిపారు.ఎకార్పొరేషన్‌లో 62.98 శాతం పోలింగ్ః కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో మొత్తం 3,40,580 మంది ఓటర్లు ఉండగా, 2,14,486 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 62.98 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో 1,08,888 మంది మహిళలు, 1,05,579 మంది పురుష ఓటర్లు ఉన్నారు. మొత్తం 477 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ నిర్వహించారు.మున్సిపాలిటీల వారీగా పోలింగ్ శాతం జమ్మికుంట మున్సిపాలిటీ:30 వార్డుల్లో 79.81% పోలింగ్ నమోదైంది. 34,455 మంది ఓటర్లలో 27,498 మంది ఓటు వేశారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ: 30 వార్డుల్లో 81.47% పోలింగ్ నమోదై జిల్లాలోనే అత్యధిక శాతం సాధించింది. 29,531 మంది ఓటర్లలో 24,060 మంది ఓటు హక్కు వినియోగించారు.చొప్పదండి మున్సిపాలిటీ14 వార్డుల్లో 78.76% పోలింగ్ నమోదైంది. 13,916 మంది ఓటర్లలో 10,960 మంది ఓటు వేశారు.పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్ః జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణను సమీక్షించారు.

మిగతా 5లో...



## రాజారాంపల్లి గ్రామాభివృద్ధి లక్ష్యం



గ్రామ సభలో పలు అంశాల చర్చలో సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్

మిగతా 2లో...



## పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

2

# రాజారాంపల్లి గ్రామాభివృద్ధి లక్ష్యం

## గ్రామ సభలో పలు అంశాల చర్చలో సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్

**ఎండపల్లి,ఫిబ్రవరి 11,ప్రజా జ్యోతి :** గ్రామాభివృద్ధి లక్ష్యం గా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామ సభలో గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ అన్నారు,మండలంలోని రాజారాంపల్లిలో గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సమన్వయంతో గ్రామ పంచాయతీ పాలక వర్గం,గ్రామస్తుల సమక్షంలో బుధవారం రోజున గ్రామంలో గ్రామసభ సమావేశం నిర్వహించారు,గ్రామాభివృద్ధిలో భాగంగా పలు అంశాలు చర్చించి , మౌలిక సదుపాయాల కల్పనకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పలు అంశాల పై ప్రత్యేక చర్చ జరిపారు,అనంతరం గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ మాట్లాడుతూ,గ్రామాన్ని మరింత మెరుగుపరిచేలా గ్రామ అభివృద్ధికి మౌలిక,సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పాలక వర్గం,ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని సభలో



నిర్ణయించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,ఉప సర్పంచ్ మెరుగు జానీ, వార్డు సభ్యులు ఉపాధి హామీ సహాయకులు బొంగానీ శ్రీనివాస్ కారోబార్ బొంగానీ హరీష్ గ్రామస్తులు,యువత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి

**కొడిమ్యాల,ఫిబ్రవరి 11,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కోల శ్రీహర్ష స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 13న జరిగే మ్యాచ్‌లో పాల్గొననున్నాడని కళాశాల ప్రిన్సిపాల్ వేణు తెలిపారు.కాలేజీకి చెందిన మరో విద్యార్థి ఎర్రోజు తక్షిల్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్-19 పోటీల్లో ప్రస్తుతం ఆడుతున్నాడని పేర్కొన్నారు.రాష్ట్రస్థాయిలో ఇద్దరు విద్యార్థులు రాణించడం మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ ఇన్‌చార్జి భాస్కర్, క్లాస్ టీచర్ జయపాల్ రెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులు



అభినందించారు.

# పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**వేములవాడ, ఫిబ్రవరి, 11: ప్రజాజ్యోతిః** వేములవాడ పట్టణం పోలింగ్ సరళి సందర్శించిన,ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, బు ధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళినిసందర్శించి..అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,సంపత్కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్,టీపీఓ,అన్సార్.తదితరులు



పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు ఘన ఏర్పాట్లు -- భక్తులకు అన్ని సౌకర్యాలు

**వేములవాడ, ఫిబ్రవరి, 11: ప్రజాజ్యోతి.** వేములవాడలోనిపట్టణం లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే మహాశివరాత్రి జాతరకు ఘనంగా ఏర్పాట్లు చేపడుతున్నారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రదేశంలో ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరణలు, భారీ గేట్లు, వాహనాలను సక్రమంగా నిలిపేందుకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. అలాగే శివార్చన కార్యక్రమాల కోసం ప్రత్యేక



వేదిక (స్టేజ్) ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిళ్లు, తాగునీటి సదుపాయం, స్వామి-అమ్మవార్ల రంగురంగుల విద్యుత్ దీపాల అలంకరణలు ఏర్పాటు చేస్తున్నారు. అదనంగా సానిటేషన్ చర్యలు, పారిశుభ్రత పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు (టాయిలెట్స్), సీసీ రోడ్ల సౌకర్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేస్తూ ఆలయ అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# యూరియా కోసం రైతులు నిరసన



**శంకరపట్నం : ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతిః** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో యూరియా పంపిణీ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేస్తూ రైతులు బుధవారం రోజున ఆందోళన చేపట్టారు. మెటపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(గూజా) గోదాం ఎదుట రైతన్నలు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ ద్వారా ఎరువుల పంపిణీ లో తీవ్ర జాప్యం జరుగుతుందని. తక్షణమే ఆ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాత పద్ధతిలోనే యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# వేములవాడమునిసిపల్ ఎన్నికల్లో77.80శాతంపోలింగ్,నమోదు

**వేములవాడ, ఫిబ్రవరి, 11: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లో బుధవారం రోజున, మునిసిపల్, 28,వార్డ్లో,పరిధిలో జరిగిన ఎన్నికలు ఓటింగ్ 77.80శాతం, సాయంత్రం5గంటలవరకు,పోలింగ్‌నమోదుఅయ్యింది.మొత్తంఓటర్లు,40877.కాగా,31803ఓటుహక్కువినియోగించుకున్నారు.ఇందులోపురు ష ు లు 1 4 7 4 2 , మ ు వ ి ా ళ ా లు , 1 7 0 5 5 , ఇ త ర ు లు 6,వినియోగించుకున్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

## బ్యాంకులలో ప్రతి ఖాతాదారుడు ఇన్సూరెన్స్, లావాదేవీల పై అవగాహన కలిగి ఉండాలి

## సర్పంచ్ అత్తే చంద్రమౌళి

**ముత్తారం ఫిబ్రవరి,11 (ప్రజా జ్యోతి)ః**మండలంలోని లక్కారం గ్రామ పంచాయితీలో యూనియన్ బ్యాంక్ బేగంపేట్ ఇ రోడ్ బ్రాంచ్ మేనేజర్ గోపి కృష్ణ, గ్రామ సర్పంచి అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించి ప్రజలకు అవగాహన



కార్యక్రమం చేశారు. బ్యాంకు లావాదేవీలు ప్రతి కాతదారుడు ఆధార్ లింక్, పాన్ కార్డు మరియు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి అనీ ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లూరి రాజ కుమార్, గ్రామ వార్డు మెంబర్లు బ్యాంకు సిబ్బంది సదానందం, అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేట ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతికి దరఖాస్తులు ఆహ్వానం

**గంభీరావుపేట ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)ః** గంభీరావుపేట మండలం దమ్మన్నపేట్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో



ఆరవతరగతి లో ప్రవేశం పొందడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. శ్రీలత బుధవారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 28. ఆరవ తరగతి అందుబాటులో 100 సీట్లు ఉన్నాయని, మరియుఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోగలరని, తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి వెబ్సైట్ టీజీ ఎమ్మెస్, తెలంగాణ గౌట్ ఇన్ లో అప్లై చేసుకోవాలని కోరారు.

# కేటీఆర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలి



**ముస్తాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ఈరోజు ప్రెస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణ మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మెట రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యువ మండల అధ్యక్షుడు శీలం స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కేటీఆర్ పై అహంకారపూరితంగా, అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే కేటీఆర్ కి క్షమాపణలు చెప్పాలని, తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కేటీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగంలో విశేష సేవలు అందించిన నాయకుడని అన్నారు. అలాంటి నాయకుడిపై అసభ్యంగా మాట్లాడటం తగదని పేర్కొన్నారు.దళిత సమాజానికి చెందిన ఎమ్మెల్సీగా ఉన్న అద్దంకి దయాకర్, గతంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నప్పుడు స్పందించలేదని విమర్శించారు. అలాగే దళితులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిధులు కోరడంలోనూ చురుకుగా వ్యవహరించలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ముక్క మల్లయ్య, యండి జహంగీర్, సుంచు కృష్ణ, శీలం వెంకటేష్, తలారి గొండయ్య, నర్సయ్య, శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ

**శంకరపట్నం : ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి:** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కన్నాపూర్, గద్దపాక, కేశవపట్నం ఫర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అకస్మాకంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జనవరి 31 నుంచి ఇప్పటివరకు రైతులు యాప్ లో 7,439 యూరియా బస్తాలను బుక్ చేసుకోగా,6,703 బస్తాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మెట్పల్లి తాడికల్ ఫ్యాక్స్ (రాజూ) గోదాముకు మరో 60 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు ఆమె వెల్లడించారు.



# చిన్నారిని చితకబాదిన అంగన్వాడీ టీచర్

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 11( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కొంపెల్లి విజయ్ కుమారుడు విద్వాంత్ అంగన్వాడి పాఠశాలలో చదువుతున్నాడు అంగన్వాడి టీచర్ కొట్టడం వల్ల చిన్నారికి గాయం అయిందని ఆరోపిస్తూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు .ఇకముందు ఇలాంటి సంఘటన పునరావతం కావద్దని వారిపై చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు



# ఓటు హక్కు వినియోగించు కున్న వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు క్రిస్టియన్ కాలనీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఆయనను ఎన్నికల సిబ్బంది స్వాగతించి, ఓటు ప్రక్రియను నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలపాటుకు ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.నగర అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ 52వ డివిజన్‌లోని ట్రినిటీ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో వారు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి పవిత్రమైన బాధ్యత అని అన్నారు. ప్రజల అభివృద్ధి, రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందని, అందుకే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తీసుకునే నిర్ణయాల్లో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.



# కాలువ కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు

### పంటలు ఎండిపోవడంతో రోడ్డెక్కిన రైతులు

### కామ్రేడ్ బోయిని తిరుపతి సిపిఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి



**తిమ్మాపూర్ ఫిబ్రవరి 11 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామ శివారులో కాల్వ కబ్జా ప్రదేశంలో సందర్శించి అనంతరం నిరసన తెలియజేసిన బోయిని తిరుపతి అనంతరం తిరుపతి మాట్లాడుతూ కరీంనగర్ మిల్క్ డైరీ వారి యొక్క ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ కొరకు ఎంఎంఆర్ కుడికాలువకు సంబంధించిన ఫోర్ యల్ డిస్ట్రిబ్యూటరీ యొక్క సెవెన్ ఆర్(7=)మైనర్ కాల్వ యొక్క వన్ ఆర్ (1=)మైనర్ కాల్వ పై అనాధికారికంగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టినారు మిక్సింగ్ ప్లాంట్ కు రోడ్డుకు అడ్డుగా ఉన్న ఇరిగేషన్ కాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టినారు.అప్పుడే నీటిపారుదల శాఖ విభాగం2 సర్కిల్ 1 లోజనవరి 22నా జుజు కి ఫిర్యాదు చేసి బ్రిడ్జి నిర్మాణం ఆపాలని కోరడం జరిగింది.కానీ వాళ్ళు పట్టింపు లేనట్టుగా మాకేం సంబంధం లేదన్న రీతిలో వ్యవహరించినారు మిక్సింగ్ ప్లాంట్ యజమాన్యం దర్జాగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టినారు రోడ్డు వేసుకున్నారు అసలు సమస్య ఇక్కడే మొదలైంది 1= కాల్వ యొక్క నీళ్ల బ్రిడ్జ్ తప్పుడు పద్ధతిలో వాళ్ళ ఇష్టానుసారంగా కట్టడం వల్ల కింది పొలాలకు వెళ్లాల్సిన నీళ్లు బ్రిడ్జి అడ్డుగా ఉండడంవల్ల వ్యవసాయ పొలాలకు నీళ్లు పోవడం లేదు దీంతో పొలాలు ఎండిపోయి రైతులు రోడ్డెక్కే పరిస్థితి దాకా వచ్చింది యజమాన్యం తప్పు తెలుసుకొని బ్రిడ్జి కట్టడం తప్పు అనధిక కట్టామని బ్రిడ్జి పక్క నుండి సొంతంగా కాల్వ తీసి పైప్ లైన్లు వేస్తూ దాని ద్వారా నీళ్లు వస్తాయి అని సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ఇంత తతంగం జరిగిన ఇరిగేషన్ శాఖ విభాగంతో సర్కిల్ వన్ ఈ ఈ చీమకుట్టినట్లు కూడా లేదు అతనికి ఇరిగేషన్ శాఖలో కుర్చీకే పరిమితం అయిపోయారు మోకా ఎంక్వైరీ కి వచ్చిన జేఈ వారికి పేపర్స్ ఉన్నాయా లేవా అన్న విషయాన్ని కూడా ఫిర్యాదుదారునికి రైతులకు చెప్పడం లేదు గోప్యంగా ఉంచుతున్నారు.దీన్ని బట్టి అధికారులు ప్లాంట్ యజమానులు కుమ్మక్కై బ్రిడ్జి నిర్మాణం చేసి రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తున్నారని రైతులువాపోతున్నారు కావున ఇరిగేషన్ ఎస్ఈ జిల్లా కలెక్టర్ తక్షణమే దీనిమీద పూర్తిస్థాయి నివేదిక తీసుకొని బ్రిడ్జిని మొత్తానికే తీసివేసి కిందున్న రైతులకు నీళ్లు పోయే విధంగా చేసి ఈ అక్రమ కట్టడాలకు సహకరించినటువంటి సర్కిల్ వన్ ఈ ఈ ని శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పక్షాన కోరడం జరిగింది బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

ఈ కార్యక్రమంలోగ్రామ శాఖ కార్యదర్శి ముత్త ఎల్లస్వామి,సిపిఐ నాయకులు మేకల శ్రీనివాసు పి రాజయ్య, సురేష్,ఉప్పరపు ఎల్లయ్య,కే రమేష్ కే అరవింద్ రైతులు పెద్ది మల్లేశం మార్కొండ బాలయ్య గుంటి శ్రీనివాస్ పి ఐలయ్య, తిరుపతి తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

**-సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి మొత్తం పోలింగ్ 77.70 శాతం నమోదు**

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి -11 (ప్రజాజ్యోతి) :** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ 77.70 శాతం నమోదు అయిందని పేర్కొన్నారు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉండగా, 30, 466 పురుషులు, 33,091 మహిళలు, ఇతరులు 05 మొత్తం 63,562 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 77.55 పోలింగ్ శాతం నమోదు అయింది.అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉండగా, 14,801 పురుషులు, 17,070 మహిళలు, ఇతరులు 10 మంది మొత్తం 31,881 మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. పోలింగ్ శాతం 77.99 నమోదు అయింది. జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో కలిపి 1,22,836 మంది ఓటర్లు ఉండగా, 95,443 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లా మొత్తం పోలింగ్ శాతం 77.70 నమోదు అయింది.సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల అలాగే సిరిసిల్ల గీతా నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ పరిధిలోనిఇప్పలపల్లి ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను, ఓటింగ్ సరళిని సందర్శించి..



అధికారులతో మాట్లాడారు. అనంతరం వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో .. అలాగే 20 వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు. వేములవాడ లోని సినారె కళామందిరంలో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గాంధీ నగర్ లోని గ్రీన్ పోలింగ్ కేంద్రంలో పరిశీలించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ ,తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, టీపీఓ అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక వారోత్సవాలు

**మేడిపల్లి ఫిబ్రవరి11 (ప్రజాజ్యోతి) :** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా మేడిపల్లిలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ కార్యక్రమం కేడీసీసీ బ్యాంకు వారు పాల్గొని ఆర్థిక అక్షరాస్యత, కేవైసీ, రీకే వైసీ, ప్రాముఖ్యత గురించి వివరించారు. మేనేజర్ దమ్మని లక్ష్మణ్ మాట్లాడుతూ మీ యొక్క ఖాతాలు నిలిచిపోకుండా ఉండాలంటే ఎప్పటికప్పుడు ఖ్.జ. అప్డేట్ చేయించుకోవాలని, అలాగే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త పడాలని సూచించారు. మీ వ్యక్తిగత వివరాలు, ఓటిపి వంటి వివరాలు ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి చెప్పవద్దు అని, లేనిచో మీ ఖాతా నుండి డబ్బులు పోతాయి అని, బ్యాంకు వారు అంది స్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ అంజయ్య, సిఈఓలు తొర్తి



గోపి, బొందయ్య గ్రామస్తులు రైతలు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలానికి 64 లక్షల 53 వేల 356 రూపాయలు15వ ఆర్థిక నిధులు మంజూరు

**ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి-ఎం పి ఓ . హరీఫ్ మహమ్మద్**

**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలానికి 64 లక్షల 53 వేల 356 రూపాయలు. 15వ ఆర్థిక నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. ఎంపిఓ మహమ్మద్ ఆరిఫ్ లు మంగళవారం రోజున తెలిపారు .ఇందులో శ్రీరాంపూర్ మండల కేంద్రానికి 9 లక్షల 1852 రూపాయలు. అంకంపల్లె .1 లక్ష 43 వేల 77 రూపాయలు ఆరేపల్లి 1లక్ష 12, వేల 106 రూపాయలు .ఆశన్న పల్లె 1 లక్ష 17వేల 752 రూపాయలు. చిన్న రాతుపల్లి. 1, లక్ష 19 వేల 365 రూపాయలు. ఇదెలాపూర్ 1 లక్ష 56వేల 949 రూపాయలు. గంగారం 5లక్షల 64 వేల 564 రూపాయలు .ఇప్పలపల్లి .92 వేల 911 రూపాయలు. జాఫర్ఖాన్పేట్ 1 లక్ష 33 వేల 940 రూపాయలు. కిస్టంపేట్ రెండులక్షల 43 వేల 247 రూపాయలు కూనారం 5 లక్షల 1 ఒక వెయ్యి.8 17రూపాయలు .లక్ష్మీ పూర్. 81 వేల 613 రూపాయలు మడిపల్లి 66 వేల 780 రూపాయలు .మడిపల్లి కాలనీ. 92, వేల



105 రూపాయలు .మల్యాల. 3లక్షల 62 వేల 289 రూపాయలు .మంగపేట్. 2లక్షల 69 వేల 824రూపాయలు. మీర్జంపేట్. 3 లక్షల18, ఎ ె ల 2 5 3 రూపాయలు.మొట్లపల్లి .2 లక్షల77 వేల 319 రూపాయలు .పందిళ్ళ 2 లక్షల 12 వేల 778 రూపాయలు .పెద్దంపేట్ 1 లక్ష,5 వేల70 రూపాయలు. పెద్ద రాతు పల్లి 1 లక్ష 44, వేల.851 రూపాయలు. పెగడపల్లి .6 లక్షల 12 వేల240 రూపాయలు. తారుపల్లి. 2 లక్షల 32 వేల. 765 రూపాయలు. వెన్నంపల్లి 5 లక్షల 89 వేల 889 రూపాయలు ..మొత్తం 64 లక్షల 53 వేల 356 రూపాయలు మంజూరైనట్లు వారు వివరించారు.


# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి -11 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రం, నెహ్రూనగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరా నగర్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళిని, హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ ను పరిశీలించారు. పరిశీలనలో ఆర్డీఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్

- **బీర్ పూర్ ఆలయ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి -- భక్తుల డిమాండ్**
- **స్పందించిన ఆలయ అధికారులు మరియు ఆలయ కమిటీ సభ్యులు**
- **గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న బంగారము, వెండి ఆభరణాలకు సంబంధించి వివరాలు తేల్చలేదు**
- **ఈ బంగారము, వెండి, ఎన్ని సంవత్సరములకు సంబంధించిన వివరాలు, గడిచిన సంవత్సరం నుండి ఆలయానికి సంబంధించిన వివరాలు కూడా తెలియజేయాలని భక్తుల విజ్ఞప్తి.**



Beerpur Temple gold Details-2026

శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానము, బీర్‌పూర్

బీర్‌పూర్ మండలం, జగిత్యాల జిల్లా

దేవస్థానము యొక్క బంగారం , వెండి వివరముల పట్టిక ( తేది.11-02-2026 వరకు )

| క్ర. సం. | వివరములు | మొత్తం తూకం | అర్చకుల స్వాధీనంలో ఆలయంలో ఉన్నవి | బ్యాంక్ లాకర్‌లో ఉన్నవి |
|---|---|---|---|---|
| 1 | బంగారం | 0-303-670 | 0-032-500 | 0-271-170 |
| 2 | వెండి | 48-841-736 | 21-307-000 | 27-534-736 |

ఎ). మొత్తం బంగారం : 000-303-670 గ్రా॥

బి). మొత్తం వెండి : 048-841-736 గ్రా॥





**బీర్ పూర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం ఆస్తుల రక్షణ మరియు పారదర్శకతపై భక్తుల నుంచి డిమాండ్ వ్యక్తమవుతోంది. ఆలయానికి సంబంధించిన బంగారం, వెండి ఆభరణాల వివరాలపై అధికారులు తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని స్థానికులు కోరుతున్నారు. 'ప్రజా జ్యోతి' దినపత్రికలో వచ్చిన కథనాల నేపథ్యంలో ఆలయ నిల్వలపై చర్చ మొదలైంది. 11-02-2026 నాటికి ఉన్న అధికారిక నిల్వల **వివరాలు ఇవే:**ఆలయ రికార్డుల ప్రకారం ప్రస్తుతం ఉన్న ఆభరణాల స్థితిగతులు ఈ **క్రింది విధంగా ఉన్నాయి:**క్రమ సంఖ్య వివరములు బంగారం తూకం (కేజీ-గ్రా-మిల్లీ) వెండి తూకం (కేజీ-గ్రా-మిల్లీ)1 అర్చకుల స్వాధీనంలో (ఆలయంలో) ఉన్నవి 0-032-500 21-307-0002 బ ్ య ం క్ లాకర్‌లో భద్రపరిచినవి0-271-170 27-534-736మొత్తం దేవస్థాన నిల్వలు 0-303-670 48-841-736**మొత్తం నిల్వలు:బంగారం:** 303.670 గ్రాములు.**వెండి:** 48 కేజీల 841 గ్రాముల 736 మిల్లీగ్రాములు.**భక్తుల ఆవేదన:**స్వామివారికి భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆభరణాలు సురక్షితంగా ఉన్నాయా లేదా అనే సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత దేవాదాయ శాఖపై ఉందని భక్తులు పేర్కొంటున్నారు. ఆలయ రికార్డుల్లో ఉన్న నిల్వలకు, క్షేత్రస్థాయిలో ఉన్న నిల్వలకు సరిపోలుస్తూ పారదర్శకమైన నివేదికను ప్రజల ముందు ఉంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు స్పందించి, ఆలయ ఆస్తుల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకోవాలని బీర్ పూర్ గ్రామస్తులు మరియు భక్తులు కోరుతున్నారు.

# కరీంనగర్ జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

**- హుజూరాబాద్‌లో అత్యధికంగా 81.47% పోలింగ్ నమోదు-వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ**

**-పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్-పోలీసుల బందోబస్తు మధ్య ఎన్నికల నిర్వహణ**






**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11:**
రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, జమ్మికుంట, హుజూరాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలలో బుధవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగిందని అధికారులు తెలిపారు.

**కార్పొరేషన్‌లో 62.98 శాతం పోలింగ్:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లలో మొత్తం 3,40,580 మంది ఓటర్లు ఉండగా, 2,14,486 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 62.98 శాతం పోలింగ్ నమోదైంది. ఇందులో 1,08,888 మంది మహిళలు, 1,05,579 మంది పురుష ఓటర్లు ఉన్నారు. మొత్తం 477 పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ నిర్వహించారు. మున్సిపాలిటీల వారీగా పోలింగ్ శాతం

**జమ్మికుంట మున్సిపాలిటీ:** 30 వార్డుల్లో 79.81% పోలింగ్ నమోదైంది. 34,455 మంది ఓటర్లలో 27,498 మంది ఓటు వేశారు.

**హుజూరాబాద్ మున్సిపాలిటీ:** 30 వార్డుల్లో 81.47% పోలింగ్ నమోదై జిల్లాలోనే అత్యధిక శాతం సాధించింది. 29,531 మంది ఓటర్లలో 24,060 మంది ఓటు హక్కు వినియోగించారు. చొప్పదండి మున్సిపాలిటీ 14 వార్డుల్లో 78.76% పోలింగ్ నమోదైంది. 13,916 మంది ఓటర్లలో 10,960 మంది ఓటు వేశారు. **పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్:** జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణను సమీక్షించారు. కరీంనగర్‌లోని రోడ్లు భవనాల శాఖ ఎస్.ఈ కార్యాలయం, జ్యోతినగర్ ఎస్సార్ ఉన్నత పాఠశాల కేంద్రాలను పరిశీలించారు. సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి ఓటర్లకు మొక్కలు పంపిణీ చేసిన చర్యను అభినందించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటరు జాబితా, అభ్యర్థుల జాబితా ప్రదర్శన, నమోదైన పోలింగ్ శాతం వంటి అంశాలను పరిశీలించి ప్రిసైడింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. సాయంత్రం 5 గంటలలోపు క్యూలో ఉన్న ప్రతి ఓటరికి ఓటు వేయడానికి అవకాశం కల్పించాలని ఆదేశించారు. **వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల పర్యవేక్షణ:** అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టరేట్‌లోని స్క్రీన్ల ద్వారా ఎన్నికల సరళిని నిరంతరం పర్యవేక్షించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో సమస్యాత్మక కేంద్రాల పరిస్థితిని సమీక్షించారు. **పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన సిపి గౌష్ ఆలం:** కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బుధవారం జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సి పి గౌస్ ఆలం క్షేత్రస్థాయిలో సందర్శించి, భద్రతా తీరుగతులను స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్యంగా క్రిటికల్ (సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాలను సందర్శించిన సీపీ, అక్కడ ఏర్పాటు చేసిన అదనపు బలగాల మోహరింపును తనిఖీ చేశారు. **కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలన:** ఈనెల 13న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ కోసం ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పరిశీలించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా కౌంటింగ్ నిర్వహించాలని, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.



## చొప్పదండిలో 78.76 శాతం పోలింగ్



**చొప్పదండి, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):**
చొప్పదండిలో 78.76 శాతం పోలింగ్ జరిగింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఐదు గంటల వరకు నిర్విఘ్నంగా, ప్రశాంతంగా కొనసాగింది. మొత్తం 14 వార్డులు 28 పోలింగ్ స్టేషన్లో ఓటింగ్ జరిగింది. 13916 మంది ఓటర్లలో పురుషులు 6743 మంది, మహిళలు 7173 మంది ఉండగా 10960 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాలను సిపి గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే వేరువేరుగా సందర్శించారు. ఓటింగ్ సరళిని పరిశీలించారు. కాగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## దుర్గమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

**కోనరావుపేట: ఫిబ్రవరి.11(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలోని దుర్గమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అన్నదానంలో భాగస్వాములయ్యారు. అన్నదానం మహాదానం అనే భావనతో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, ఉపసర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు, ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఐక్యత, భక్తి భావం మరింత బలపడేలా ఈ అన్నదాన కార్యక్రమం దోహదపడిందని గ్రామస్థులు తెలిపారు.





## పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన సీపీ గౌష్ ఆలం




**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 11, ప్రజాజ్యోతి:**
బుధవారం జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను సీపీ క్షేత్రస్థాయిలో సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యంగా క్రిటికల్ (సమస్యాత్మక) పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మోహరింపును తనిఖీ చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సీపీ ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద సీసీ కెమెరాల నిఘా నిరంతరం కొనసాగించాలని, అనుమానిత వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. విధుల్లో ఉన్న పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూనే శాంతిభద్రతల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ట్రైనీ ఐపీఎస్ సోహం, పలువురు ఉన్నతాధికారులు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఓడేడు శ్రీ మల్లికార్జున స్వామి, బోనాలు, కళ్యాణం



**ముత్తారం ఫిబ్రవరి,11 (ప్రజా జ్యోతి):**
మండలంలోని ఓడేడు గ్రామంలో బుధవారం రోజు శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం లో మల్లన్న స్వామి కళ్యాణం పెద్ద పట్నాలు బోనాల కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ సిరికొండ వేణుగోపాలరావు, గ్రామ సర్పంచి పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణం, పెద్ద పట్నాల మహోత్సవ కార్యక్రమాలలో గ్రామ ప్రజలు భక్తులు, గ్రామ యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి కీర్తనలతో పాటు ఒగ్గు కళాకారులు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వేణుగోపాలరావు, సర్పంచి పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి మాట్లాడారు ఓడేడు మల్లికార్జున స్వామి ఆలయంలో కళ్యాణం పట్నాల కార్యక్రమం ఆనవాయితీగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు మరియు శివరాత్రి సందర్భంగా ఈ ఆలయంలో భక్తి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మల్లికార్జున స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజల పై ఉంచి పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖశాంతులతో దీవించాలని వారు కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు, గ్రామ వార్డు మెంబర్లు, ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించిన బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు



**మెట్‌పల్లి, ఫిబ్రవరి 11, ( ప్రజా జ్యోతి):** మున్సిపల్ సాధారణ ఎన్నికల సందర్భంగా మెట్‌పల్లిలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని 24వ వార్డులో ఏర్పాటు చేసిన 68వ పోలింగ్ బూత్‌లో ఆయన ఓటు వేశారు.ఓటు వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారన్న పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు అభివృద్ధి, పారదర్శక పరిపాలనకు మద్దతు ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పోలింగ్ కేంద్రం వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతుండటంతో అధికారులు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# బ్యాలెట్ బాక్స్‌లలో బందీ అయిన భవితవ్యాలు

- కౌంటింగ్ దాకా అభ్యర్థుల్లో ఉత్కంఠ
- మున్సిపల్ ఎన్నికల హోరాహోరీ ప్రచారం బుధవారం జరిగిన పోలింగ్‌తో ముగిసింది
- శుక్రవారం జరిగే ఓట్ల లెక్కింపుతో ఎవరి అదృష్టం వికసిస్తుందో తేలనుంది

**మెట్ పల్లి, ఫిబ్రవరి 11,(ప్రజా జ్యోతి):** ప్రచారం చివరి దశలో ఇంటింటికీ తిరుగుతూ హామీలు గుప్పించడం, ప్రత్యర్థులపై విమర్శల వర్షం కురిపించడం, “ఓటరే దేవుడు” అంటూ ఓటర్లను బుజ్జగించడం–అభ్యర్థులు శక్తి వంచన లేకుండా కష్టపడ్డారు. ఎత్తుకు పైఎత్తులు, వ్యూహాలకు ప్రతివ్యూహాలు రహస్య సమావేశాలు, గుప్త లెక్కలు.ఇలా ఎన్నికల వాతావరణం రోజురోజుకీ వేడెక్కింది.ఈసారి ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానంలో పోలింగ్ నిర్వహించగా, ఓటర్లు తమ ఓటును బ్యాలెట్ బాక్స్‌లలో వేశారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా పూర్తయింది. అయితే ఇప్పుడు బ్యాలెట్ బాక్స్‌లలో బందీ అయిన ప్రజా తీర్పు ఎవరి వైపు ఉందో అన్న ఆతృత అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తోంది.బయటకు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నా, లోలోపల మాత్రం అనిశ్చితి వెంటాడుతోంది. కొందరు దేవాలయాల దారి పడుతుండగా, మరికొందరు పోలింగ్ శాతం, బూత్ వారీ లెక్కలు వేసుకుంటూ గుండెల్లో గుబులు పడుతున్నారు.ఎవరి కష్టం ఫలిస్తుంది. ఎవరి రాజకీయ భవిష్యత్తు మలుపు తిరుగుతుంది. అన్న ప్రశ్నలకు సమాధానం శుక్రవారం కౌంటింగ్ రోజునే తేలనుంది. అప్పటివరకు మున్సిపల్ అభ్యర్థుల్లో మైండ్ గేమ్ టెన్షన్ మాత్రం కొనసాగుతూనే ఉంది.


# హరిత పోలింగ్ కేంద్రాలతో ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగ

**పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ సత్య శారదా దేవి**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 11, ప్రజా జ్యోతి :** మునిసిపల్ ఎన్నికలను ప్రజాస్వామ్యానికి పచ్చని పండుగగా మార్చాలనే లక్ష్యంతో జిల్లా పరిపాలన వినూత్న కార్యక్రమాలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచడంతో పాటు ఓటర్లలో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన హరిత, పర్యావరణహిత పోలింగ్ కేంద్రాలను బుధవారం వర్ధన్నపేట పట్టణంలో ఆమె స్వయంగా సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెంపొందించేందుకు హరిత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హరిత పోలింగ్ కేంద్రం పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణహిత అలంకరణలతో ఆకట్టుకుంది. ప్లాస్టిక్ రీసైక్లింగ్‌పై ప్రత్యేక అవగాహన బోర్డులు ఏర్పాటు చేయగా,ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించారు. ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ప్రజలు ప్రజాస్వామ్య క్షణాలను స్మరించుకున్నారు. ఓటు వేసిన ప్రతి ఓటరికి కలెక్టర్ పెన్‌తో పాటు ఓటు రిస్ట్ బ్యాండ్ అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఓటింగ్ ప్రక్రియను మరి ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. ఓటు వేయడం మన హక్కు మాత్రమే కాదు, మన భవిష్యత్తుపై మన బాధ్యత కూడా అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఓటింగ్ శాతం పెరుగుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, ఆర్డీవోలు సుమా, ఉమారాణి, జిల్లా నోడల్ అధికారులు భాగ్యలక్ష్మి, పుష్పలత, తహశీల్దార్లు విజయ్, రామచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేగు పండ్ల కోసం వెళ్లి బావిలో పడి బాలుడు మృతి



**వీణవంక, ఫిబ్రవరి 11( ప్రజాజ్యోతి ):**వీనవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రేగు పండ్ల కోసం వెళ్లిన 11 ఏళ్ల బాలుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. ఫిర్యాదుదారురాలు ఈర్నాల శారద (భర్త: శ్రీనివాస్, బేడ బుడగ జంగం) తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 10న ఉదయం 8 గంటల సమయంలో ఆమె మరియు ఆమె భర్త కూలి పనికి వెళ్లగా, వారి కుమారుడు ఈర్నాల రాజు (11 సంవత్సరాలు, 6వ తరగతి) ఇంటి వద్దే ఉన్నాడు. సాయంత్రం 5 గంటల సమయంలో వారు ఇంటికి తిరిగి వచ్చేసరికి రాజు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికారు.ఆచూకీ దొరకకపోవడంతో సమీపంలోని కొలిపాక శ్రీనివాస్ పొలంలోని బావి వద్దకు వెళ్లి పరిశీలించారు. రాత్రి సుమారు 12 గంటల సమయంలో బావి పక్కన ఉన్న రేగు చెట్టు దగ్గర చెప్పులు కనిపించగా, అవి రాజువేనని గుర్తించారు. తెల్లవారిన తర్వాత బావిలోని నీటిని బయటకు తీయగా, రాజు మృతదేహం బయటపడింది.రేగు పండ్ల కోసం వెళ్లిన సమయంలో కాలుజారి బావిలో పడిపోయి నీటిలో మునిగి మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి దర్యాప్తు ప్రారంభించినట్లు వీణవంక ఎస్.ఐ. తెలిపారు.

# బీర్‌పూర్ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి

**లంచం ఇస్తేనే ఫైళ్ల కదలిక**



**బీర్‌పూర్, ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి):** బీర్‌పూర్ మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి పెరిగిందంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్య ప్రజలు తమ పనుల కోసం కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరగాల్సి వస్తోందని, కొన్ని చోట్ల లంచం ఇవ్వకపోతే ఫైళ్లు ముందుకు కదలడంలేదని బాధితులు వాపోతున్నారు. చిన్నపాటి ధృవపత్రాల నుంచి భూమి సంబంధిత వ్యవహారాల వరకు వివిధ పనుల కోసం వేల రూపాయల నుంచి లక్షల రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లంచం ఇవ్వనిపక్షంలో ఉద్దేశపూర్వకంగా కొర్రీలు పెట్టి పనులను ఆలస్యం చేస్తున్నారని పలు విమర్శలు వెలువెత్తుతున్నాయి.స్థానికంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్ శాఖల్లో అవినీతి ఆరోపణలు ఎక్కువగా ఉన్నాయని చెబుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.అవినీతి కొనసాగితే ఆధారాలతో కలిసి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ను ఆశ్రయిస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో తెలంగాణ ఏసీబీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచిస్తున్నారు.